

కాంగ్రెస్ నేతలకు గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న జహంగీర్

మెదక్ గడ్డ.. బీఆర్ఎస్ అడ్డా

ములుగు, ఏప్రిల్ 26: మెదక్ గడ్డ బీఆర్ ఎస్ అడ్డా అని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు, వంటిమామిడి ఏఎంసీ మాజీ చైర్మన్ జహంగీర్ అన్నారు. శుక్రవారం మండలంలోని కొత్తూరులో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి తరపున ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జహంగీర్ మాట్లాడుతూ మెదక్ ఉమ్మడి జిల్లాలో బీఆర్ ఎస్ పార్టీ వల్లనే అభివృద్ధి జరిగిందన్నారు. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు చొరవతో అద్భుతమైన సాగునీటి ప్రాజెక్టులు, రహదారులు, మూడు జిల్లాలు ఏర్పాటు చేసుకున్నామన్నారు. కేసీఆర్ హయాంలోనే రైతులంతా సంతోషంగా ఉన్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే రైతులకు కష్టాలు మొదలైనట్లు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామంలోని కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరగా వారికి జహంగీర్ కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి నర్సంపల్లి అర్జున్‌గౌడ్, మండల ఉపాధ్యక్షుడు జగదీశ్వర్‌రెడ్డి, కేటీఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొన్యాల బాల్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వినోద్‌కుమార్‌ను గెలిపించాలి

హుస్నాబాద్‌టౌన్: ఎంపీ అభ్యర్థి వినోద్‌కుమార్ మద్దతుగా ఇంటింటి ఎన్నికల ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న తదితరులు



హుస్నాబాద్‌రూరల్: పందిల్లలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

హుస్నాబాద్‌టౌన్, ఏప్రిల్ 26: కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న కోరారు. పట్టణంలోని 1వ వార్డులో పలువురు ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆమె శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ పార్లమెంట్‌లో తెలంగాణ గళం వినిపించేందుకు బీఆర్ఎస్‌ను గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు ఇంటింటా అందాయని, బీఆర్ఎస్‌తోనే ప్రజలకు మేలు జరుగుతుందనే విషయా న్ని ప్రతిఒక్కరూ గుర్తించాలని ఆమె చెప్పారు. కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్‌ను గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వివరించారు. వైస్ చైర్‌పర్సన్ అయిలేని అనిత, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎండీ అన్వర్, కౌన్సిలర్లు నళినిదేవి, భాగ్యారెడ్డి, రవి, సుప్రజ, కోఆప్షన్ సభ్యులు శంకర్‌రెడ్డి, అయూబ్, బీఆర్ఎస్ నాయకులు రవీందర్, రవీందర్‌గౌడ్, లక్ష్మణ్‌నాయక్, థామస్, విజయభాస్కర్, ఆనందం, సదానందం, నవీన్‌కుమార్, చిరంజీవి, భూపతిరెడ్డి పాల్గొన్నారు.

హుస్నాబాద్ రూరల్‌లో..

హుస్నాబాద్‌రూరల్, ఏప్రిల్ 26: కరీంనగర్ ఎంపీగా బోయినపల్లి వినోద్‌కుమార్‌ను గెలిపించాలని హుస్నాబాద్ ఎంపీపీ లకావత్ మానస అన్నారు. శుక్రవారం బీఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని పందిల్ల, బంజేరుపల్లి, పొట్లపల్లి గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్రం నుంచి తెలంగాణకు రావాల్సిన నిధులు సాధించాలంటే ప్రతిఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి వినోద్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగం మదన్‌మోహన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి అలుమల్ల ప్రభాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ తోడేటి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

తలంబ్రాలను చూపిస్తున్న భక్తులు

కల్యాణానికి తలంబ్రాలు సిద్ధం

గజ్వేల్, ఏప్రిల్ 26: గజ్వేల్ పట్టణంలోని సీతారామ ఉమామహేశ్వర కల్యాణోత్సవానికి తలంబ్రాలను భక్తులచే గోటితో ఒలిపించి సిద్ధం చేసినట్లు రామకోటి రామరాజు తెలిపారు. శుక్రవారం శేషసాయి మోక్షమందిరంలో తలంబ్రాలను భక్తులు రామరాజుకు అందజేశారు. ఆయన మాట్లాడుతూ భద్రాచలంలో శ్రీరామనవమి కల్యాణోత్సవం జరిగిన 15రోజులకు గజ్వేల్‌లో జరిగే సీతారామ ఉమామహేశ్వర కల్యాణోత్సవానికి తలంబ్రాలను సిద్ధం చేయించినట్లు తెలిపారు.

అంబలి కేంద్రం ప్రారంభం

గజ్వేల్‌లో అంబలి కేంద్రాన్ని ప్రారంభిస్తున్న శేఖర్‌గుప్తా

గజ్వేల్, ఏప్రిల్ 26: వాసవి క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని అంగడిపేట హనుమాన్ దేవాలయం వద్ద అంబలి కేంద్రాన్ని ప్రారంభించారు. వేసవిలో అంబలి కేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని పలువురు కొనియాడారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు జగ్గయ్యగారి శేఖర్‌గుప్తా, ప్రధాన కార్యదర్శి సిద్ధినవీన్, భిక్షపతి, ఎన్ని సంతోష్, సత్యనారాయణ, నాయిని యాదగిరి, ఎర్రం శ్రీనివాస్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ బూత్ కమిటీల ఎన్నిక

భూంపల్లి బూత్ కమిటీ నూతన కన్వీనర్లతో బీఆర్ఎస్ నాయకులు

మిరుదొడ్డి (అక్బర్‌పేట-భూంపల్లి), ఏప్రిల్ 26: అక్బర్‌పేట-భూంపల్లి మండలం భూంపల్లిలో శుక్రవారం సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ బూత్ కమిటీలను ఎనుకున్నారు. 69, 70, 71 బూత్ కమిటీ కన్వీనర్లుగా ముత్తన్నగారి కల్లికార్జున్‌రెడ్డి, నందాల కిషన్, పర్స స్వామిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జీడిపల్లి రవి, మిరుదొడ్డి మాజీ ఎంపీపీ పంజాల కవితా శ్రీనివాస్‌గౌడ్ నాయకులు కృష్ణ, శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ నవ్య నరేశ్, ప్రభాకర్, సురేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

తనిఖీల్లో నగదు పట్టివేత

అక్కన్నపేట: చెక్‌పోస్ట్ వద్ద పట్టుకున్న నగదును చూపిస్తున్న ఎస్సై వివేక్

అక్కన్నపేట, ఏప్రిల్ 26: మండల కేంద్రంలోని పోలీస్ చెక్‌పోస్ట్ వద్ద శుక్రవారం రూ. 2.23లక్షల నగదు పట్టుకున్నట్లు ఎస్సై తాండ్ర వివేక్ తెలిపారు. వాహనాల తనిఖీల్లో భాగంగా ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా ముగ్గురు వ్యక్తులు రూ. 2.23లక్షల నగదు తీసుకెళ్లడం గుర్తించామన్నారు. వెంటనే నగదును స్వాధీనం చేసుకొని ఉన్న తాధికారులకు సమాచారం అందించామన్నారు.

గుడుంబా స్వాధీనం

హుస్నాబాద్, ఏప్రిల్ 26: హుస్నాబాద్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని అక్కన్నపేటలో వాహనాలు తనిఖీ చేస్తుండగా ద్విచక్రవాహనంపై తరలిస్తున్న నాలుగు లీటర్ల గుడుంబాను పట్టుకున్నట్లు ఎక్సైజ్ సీఐ సీహెచ్ పవన్ తెలిపారు. జనగామ జిల్లా తరిగొప్పుల మండలం బొత్తలపర్రెతండాకు చెందిన భూక్యా రవి బైక్‌పై గుడుంబా తరలిస్తున్నాడని, అతడి నుంచి గుడుంబాతోపాటు హీరో హోండా బైక్‌ను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. కోహెడ మండలం బస్వాపూర్‌లో ప్రభుత్వ అనుమతులు తీసుకోకుండా మూడు తాటిచెట్లను తొలిగించిన ఘటనలో జేసీబీని స్వాధీనం చేసుకొని నాలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

ఆరేపల్లిలో మద్యం పట్టివేత

గజ్వేల్, ఏప్రిల్ 26: మండల పరిధిలోని ఆరేపల్లిలోని మహ్మద్ మథిన్ కిరాణా దుకాణంలో ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా బెల్ట్‌షాపు నడుపుతున్నాడని తెలుసుకొని పోలీసులు గురువారం రాత్రి దాడులు నిర్వహించారు. ఈదాడుల్లో 40.400 లీటర్ల బీరు బాటిళ్లు, విస్కీబాటిల్స్ స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సైదా తెలిపారు.

ముస్త్యాల ఎక్స్‌రోడ్డు వద్ద

చేర్యాల, ఏప్రిల్ 26: మండలంలోని ముస్త్యాల ఎక్స్‌రోడ్డు వద్ద వాహనాల తనిఖీలు చేపట్టగా ఎలాంటి ఆధారాలు లేకుండా తీసుకువెళ్తున్న రూ. 1,21,200ల నగదును చేర్యాల పోలీసులు శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా చేర్యాల సీఐ శ్రీను మాట్లాడుతూ సిద్దిపేట కమిషనర్ ఆదేశాల మేరకు అనుమానిత వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో సిద్దిపేట పట్టణానికి చెందిన గట్టు విజయ్ అనే వ్యక్తి కారులో నగదు లభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో చేర్యాల ఎస్సై దామోదర్, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

చేర్యాల: నగదును చూపుతున్న సీఐ శ్రీను

సమయ పాలన పాటించాలి

జగదేవ్‌పూర్, ఏప్రిల్ 26: జగదేవ్‌పూర్ పీహెచ్‌సీ పరిధిలో అధికారులు సమయ పాలన పాటించాలని డీఎంహెచ్‌వో శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పీహెచ్‌సీని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి రోగులకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. దవాఖానలో ఉన్న సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం పలు రికార్డులను తనిఖీ చేసి ఓపీ పెంచాలని, పరీక్షలు నిర్వహించాలని సూచించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో ఎంశ్రీనివాస్, అధికారులు రవీందర్, జగదేవ్‌పూర్ వైద్యుడు సత్యప్రకాశ్, సిబ్బంది పాల్గొన్నారు.

1నుంచి వేసవి శిక్షణా శిబిరం

మద్దూరు(ధూళిమిట్ట), ఏప్రిల్26: మద్దూరు మండల కేంద్రంలోని హైస్కూల్‌లో జిల్లా స్పోర్ట్స్ అథారిటీ, జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మే 1వ తేదీ నుంచి 31వ తేదీ వరకు హ్యాండ్‌బాల్ వేసవి శిక్షణా శిబిరం నిర్వహిస్తున్నట్లు హ్యాండ్‌బాల్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి, కోచ్ దామెర మల్లేశం శుక్రవారం ప్రకటనలో తెలిపారు. 15 ఏండ్ల లోపు బాలబాలికలు ఈ వేసవి శిక్షణా శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

హుండీ లెక్కింపు

బెజ్జంకి, ఏప్రిల్ 26: మండల కేంద్రంలోని లక్ష్మీనరసింహస్వామి జాతర నిర్వహణలో భాగంగా హుండీని శుక్రవారం లెక్కించారు. రూ. 5,11,971 ఆదాయం రాగా బ్యాంకులో జమ చేసినట్లు ఈవో విశ్వనాథశర్మ తెలిపారు.

డీఆర్సీ కేంద్రం సందర్శన

హుస్నాబాద్‌టౌన్, ఏప్రిల్ 26: హుస్నాబాద్ పట్టణంలోని డీఆర్సీ కేంద్రాన్ని శుక్రవారం జిల్లా పంచాయతీ అధికారి దేవకీదేవి సందర్శించారు. పాడి, తడిచెత్తను ఎలా సేకరిస్తున్నారు, ఎరువు తయారీ ఎలా చేస్తున్నారనే విషయాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు. రోజువారీగా ఎంతవరకు తడిచెత్త వస్తుంది, ఎంత ఎరువు తయారు చేస్తున్నారనే విషయాన్ని అధికారులు వివరించారు. ప్రస్తుతం తయారు చేస్తున్న సేంద్రియ ఎరువులో భాగంగా వర్మి కంపోస్టును తయారు

హుస్నాబాద్‌లోని డీఆర్సీ కేంద్రాన్ని సందర్శిస్తున్న డీపీవో దేవకీదేవి

చేయాలని ఆమె సూచించారు. సిద్దిపేటలోని స్వచ్ఛబడిలో దీనిపై శిక్షణ సైతం ఇస్తున్నారని అధికారులకు వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్‌గౌడ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో చండీహోమం

చండీహోమంలో పాల్గొన్న గౌడ కులస్తులు

చేర్యాల, ఏప్రిల్ 26: మండలంలోని ఆకునూరు గౌడ సంఘం ఆధ్వర్యంలో గ్రామంలోని రేణుకా ఎల్లమ్మ ఆలయం తొమ్మిదో వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం చండీహోమం నిర్వహించారు. వేద పండితులు చండీహోమం, ప్రత్యేక పూజలు చేశారు. పూజల్లో గౌడ సంఘం ప్రతినిధులు, కులస్తులు పాల్గొన్నారు. ఈనెల 28న గ్రామ దేవతలకు బోనాలు, 29న పుట్టకు ధ్వనిపోయడం, 30న రేణుకాఎల్లమ్మ కల్యాణం నిర్వహించనున్నారు.

ముగిసిన విగ్రహ ప్రతిష్ఠాపన



పూజలో పాల్గొన్న దేవాలయ కమిటీ సభ్యులు

చేర్యాల, ఏప్రిల్ 26: మండలంలోని ఆకునూరులో మూడు రోజులుగా కొనసాగుతున్న రాజరాజేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు ముగిశాయి. శుక్రవారం స్వామివారి ఆలయంలో దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో స్థాపిత దేవతాపూజలు, మూలమంత్ర అనుష్ఠానం హోమం, గర్భన్యాసం, యంత్ర ప్రతిష్ఠ, విగ్రహ ప్రతిష్ఠ, శిఖర కలశ ప్రతిష్ఠ, ప్రాణప్రతిష్ఠ, పూర్ణాహుతి, కలశోద్వాసనం, మహాదాశీర్వచనం నిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షుడు కరెడ్ల రాజేశ్వర్‌రెడ్డి, కమిటీ సభ్యులు వంగాల శ్రీకాంత్‌రెడ్డి, వంగాల శ్రీనివాస్‌రెడ్డి, జూపల్లి బాపురెడ్డి, కర్రె శ్రీనివాస్‌రెడ్డి, పెంటపర్తి రాజిరెడ్డి, కాపర్తి సిద్ధేశ్వర్, కొడకండ్ల రోహిత్‌శర్మ, జూపల్లి కార్తీక్‌రెడ్డి పాల్గొన్నారు.

వైభవంగా ప్రతిష్ఠాపన మహోత్సవం

ప్రతిష్ఠాపన మహోత్సవంలో పాల్గొన్న గ్రామస్తులతో వినోద్‌కుమార్

అక్కన్నపేట, ఏప్రిల్ 26: మండల కేంద్రంలో బొడ్రాయి, దుర్గమ్మ ప్రతిష్ఠాపన మహోత్సవం శుక్రవారం కన్నుల పండువగా జరిగింది. అర్చకులు నాగిళ్ల లక్ష్మణమూర్తి, శరత్, పవన్ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. ఈ వేడుకలకు కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్ హాజరై దుర్గమ్మతో పాటు బొడ్రాయిని దర్శించుకొన్నారు. డప్పుచప్పుళ్ల మధ్య మహిళలు బోనాలతో తరలివచ్చి పోచమ్మ, బొడ్రాయికి బోనాలు సమర్పించారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి రూప్‌సింగ్, మాజీ సర్పంచ్ ముత్యాల సంజీవరెడ్డి, ఎంపీటీసీ పెసరు సాంబరాజు పాల్గొన్నారు.

బీజేపీని ఓడించాలి

సిద్దిపేట టౌన్,ఏప్రిల్ 26: బీజేపీని ఓడించాలని న్యూడెమోక్రసీ పార్టీ జిల్లా కార్యదర్శి భూమేశ్వర్ ప్రజలకు పిలుపునిచ్చారు. సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం సీపీఐ, న్యూడెమోక్రసీ పార్టీల ఆధ్వర్యంలో పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరుతూ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ ప్రజల మధ్య విభజన రేఖలు గీసి పదేండ్లుగా బీజేపీ ఫాసిస్టు పాలన కొనసాగిస్తుందన్నారు. సమావేశంలో శంకర్, శ్రీకాంత్, రఫిక్, శ్వేత, రాములు, సుజాత, విజయ్‌కుమార్, అనిల్, రాణాప్రతాప్, శేఖర్ పాల్గొన్నారు.

29న హుస్నాబాద్‌లో దుకాణాల వేలం పాట

హుస్నాబాద్, ఏప్రిల్ 26: హుస్నాబాద్‌లోని రేణుకాఎల్లమ్మ దేవాలయం జాతర దుకాణాల వేలం ఈ నెల 29న నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి కిషన్‌రావు తెలిపారు. రెండు నెలల పాటు దుకాణాలు నిర్వహించుకునేందుకు వేలం వేస్తున్నట్లు చెప్పారు. రూ.లక్ష ధరావత్తు చెల్లింపుతో టెంకాయ, పూజా సామాగ్రి అమ్ముకొనుటకు హక్కు, లడ్డు పులిహోర, సిరా ప్రసాదాలు, భక్తులు సమర్పించిన చీరలు, కనుములు, తువాలాలు, పొగు చేసుకొని అమ్ముకొనుట, కొబ్బరి ముక్కలు పోగు చేసుకొనుట, మిశ్రమ బియ్యం, ఎండు కుడుకలు, పోకలు, ఖర్జూరపండ్లు, పసుపుకొమ్ములు పొగు చేసుకొనుటకు వేలం నిర్వహిస్తామన్నారు. జాతరలో తడకలు పందిర్లు వేయుట, ఎలక్ట్రికల్, డెకరేషన్, సౌండ్స్, విద్యుత్ దీపాలంకరణ, జాతర స్థలం పరిశుభ్రం చేయుట, కేటరింగ్ నిర్వహణకు వేలం ఉంటుందని చెప్పారు. ఉదయం 11.30లకు టెండర్ కమ్ బహిరంగ వేలానికి ఆసక్తిగల వారు హాజరు కావాలని ఆయన కోరారు.

వైభవంగా బొడ్రాయి ప్రతిష్ఠాపన

బొడ్రాయి వద్ద పూజలు చేస్తున్న కృష్ణారెడ్డి

మద్దూరు(ధూళిమిట్ట), ఏప్రిల్26: మద్దూరు మండలంలోని లద్నూర్‌లో శుక్రవారం బొడ్రాయి ప్రతిష్ఠాపన ఉత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకుడు దూసకంటి రాజేశ్ శర్మ వైదిక నిర్వహణలో మహాలక్ష్మి, భూదేవి సమేత బొడ్రాయి విగ్రహాలను అర్చకులు ప్రతిష్ఠించారు. మద్దూరు ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి, జడ్పీటీసీ గిరి కొండల్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం డప్పుచప్పుళ్ల మధ్య మహిళలు ఊరేగింపుగా బోనాలు తీసుకెళ్లి సమర్పించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు ఇర్రి రాజిరెడ్డి, గౌరవ అధ్యక్షుడు పుట్ట వెంకటరమణారెడ్డి, ఎంపీటీసీ గుజ్జుక సమ్మయ్య, మాజీ సర్పంచ్ జీడికంటి సుదర్శన్, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మజ్జిగ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

మజ్జిగ కేంద్రం ప్రారంభం

కొండపాక(కుకునూరుపల్లి), ఏప్రిల్ 26: కొండపాక మండలం దుద్దెడలో శుక్రవారం సర్పంచ్‌ల ఫోరంమాజీ జిల్లా అధ్యక్షుడు ఆరేపల్లి మహాదేవ్‌గౌడ్, శ్రీగోపీకృష్ణ యాదవ సంఘం యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు జక్కుల రాజుతో కలిసి మజ్జిగ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవిలో బాటసారుల దాహార్తి తీర్చడం కోసం మజ్జిగ కేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఎంపీటీసీ గురజాడ బాలాజీ, మాజీ ఉపసర్పంచ్ గుండెల్లి ఆంజనేయులు శ్రీగోపీకృష్ణ యాదవ సంఘం యూత్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

జాగ్రత్తలు తప్పనిసరి

కొండపాక(కుకునూరుపల్లి), ఏప్రిల్ 26: ఎండాకాలంలో జాగ్రత్తలు తప్పనిసరి అని హోమియోపతి వైద్యుడు వల్లకోటి దేవేందర్ అన్నారు. శుక్రవారం కొండపాకలోని ఆనంద నిలయంలో వడదెబ్బ నివారణ కోసం వృద్ధులకు ఉచితంగా హోమియోపతి మందులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐదేండ్లుగా ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆశ్రమ ఇన్‌చార్జి అరుణాప్రతాప్‌రెడ్డి, గట్టు అమర్‌నాథ్‌రెడ్డి, వడ్డేపల్లి సుధాకర్, రాజు పాల్గొన్నారు.

మేడారం పుస్తకంలో సిద్దిపేట కవుల కవితలు

కవులకు పుస్తకాలు అందజేస్తున్న అంజయ్య

సిద్దిపేట టౌన్, ఏప్రిల్ 26: మేడారం జాతర పుస్తకంలో సిద్దిపేట చెందిన 15 మంది కవులు పంపిన కవితలు ముద్రించబడడంపై కవులు కొమురవెల్లి అంజయ్య, వరుకోలు లక్ష్మయ్య హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం సిద్దిపేట మహాత్మాగాంధీ పార్కులో కవులకు పుస్తక సంకలనాలు అందించారు. కవులు సుధాకర్, అనురాధ,లక్ష్మి, బస్వరాజ్‌కుమార్, సత్యనారాయణ, భూంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్యాన్ని పెంచుకోవాలి

సిద్దిపేట టౌన్, ఏప్రిల్ 26: విద్యార్థులు నైపుణ్యాన్ని పెంచుకోవాలని సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రసాద్ అన్నారు. సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం క్రొమాటోగ్రఫీ ఆధునిక పద్ధతులపై జరిగే సదస్సును ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో రిటైర్డ్ ప్రొఫెసర్ ఆనంద్, శాస్త్రవేత్త దేబాభీష్ స్పైన్, కృష్ణ,అరుణ్‌సింగ్, అధ్యాపకులు శ్రీనివాస్, బాలకిషన్, రవికుమార్, సలీం, పాషా, సుమలత, శ్యామ్‌సుందర్, సుదర్శనం పాల్గొన్నారు.

దుబ్బాక విద్యార్థుల ప్రతిభ

దుబ్బాక టౌన్, ఏప్రిల్ 26 : రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన జిజ్ఞాస పోటీల్లో దుబ్బాక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. అర్థశాస్త్రం విభాగంలో విద్యార్థినులకు తృతీయ బహుమతి లభించిందని కళాశాల ప్రిన్సిపాల్ కె.భవాని తెలిపారు. శుక్రవారం కళాశాలలో బహుమతి పొందిన విద్యార్థినులను అధ్యాపక బృందం అభినందించింది.

ముగిసిన దుర్గమ్మ పండుగ

దుర్గమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్సీ నాగపురి రాజలింగం

మద్దూరు(ధూళిమిట్ట), ఏప్రిల్ 26: ధూళిమిట్ట మండలంలోని బైరాన్‌పల్లిలో ఈ నెల 22న ప్రారంభమైన దుర్గామాత ప్రతిష్ఠాపన ఉత్సవాలు శుక్రవారం ముగిశాయి. చివరి రోజు వివిధ గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో దుర్గమ్మను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. మాజీ ఎమ్మెల్సీ నాగపురి రాజలింగం, ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ ధూళిమిట్ట, మద్దూరు మండల శాఖల అధ్యక్షులు మంద యాదగిరి, మేక సంతోష్‌కుమార్, నాయకులు మొగుళ్ల రాజిరెడ్డి, నాగపురి కిరణ్‌కుమార్, మాజీ జడ్పీటీసీ కొమ్ము నర్సింగరావు దుర్గమ్మను దర్శించుకున్నారు. సర్పంచ్‌ల ఫోరం మాజీ మండల అధ్యక్షరాలు చొప్పరి వరలక్ష్మీసాగర్ దుర్గమ్మ ఆలయ నిర్మాణానికి రూ. 20వేల విరాళం అందజేశారు.కార్యక్రమంలో ఎంపీటీసీ నర్సింహులు, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మల్లేశం, సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సీపీఎస్‌ను రద్దు చేయాలి

సిద్దిపేట టౌన్, ఏప్రిల్ 26: ప్రభుత్వం వెంటనే ఉపాధ్యాయుల బదిలీల షెడ్యూల్ విడుదల చేయాలని ఎస్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సదానందగౌడ్ డిమాండ్ చేశారు. సిద్దిపేట పబ్లిక్ సర్వెంట్స్ హోంలో శుక్రవారం జిల్లా స్థాయి ఉపాధ్యాయ శిక్షణ శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సీపీఎస్‌ను ప్రభుత్వ వెంటనే రద్దు చేయాలని డిమండ్ చేశారు. సంఘం నేతలు సుధాకర్, ప్రవీణ్

మాట్లాడుతున్న ఎస్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సదానందగౌడ్

కుమార్, భూపాల్, రంగారావు, శ్రీధర్, అంజయ్య, సంపత్‌కుమార్, రాములు, వేణుగోపాల్, శ్రీనివాస్, ఉపేందర్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వరంగ సంస్థ)

గజ్వేల్ శాఖ

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

శ్రీ ఉడెం శేఖర్ రెడ్డి (రుణగ్రహీత) మరియు శ్రీ ముదుగారి రజినీకాంత్, తండ్రి ముదుగారి లక్ష్మణ్ రావు (సహ-రుణగ్రహీత) నుండి సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన గజ్వేల్ శాఖ, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు బకాయి **16-10-2023 నాటికి రూ. 32,37,403.64 + వడ్డీ+ ఇతర చార్జీలను** రాబట్టుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టబడిన/చార్జ్ చేయబడిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గజ్వేల్ శాఖ సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి **లాంఛనప్రాయ స్వాధీనం** చేసుకోబడిన దిగువ వివరించిన స్థిరాస్తి ''ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా'' మరియు ''అక్కడ ఏమున్నదో అదే'' ప్రాతిపదికన **29-05-2024**న విక్రయించబడుతుందని ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది. రిజర్వు ధర: **రూ. 1,30,98,500/-** మరియు బయానా డిపాజిట్: **రూ.13